త్రివర్ణ పతాక రెపరెపలు



వీఎంసీ ప్రధాన కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న దేవినేని అవినాష్

వాడవాడలా ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



జాతీయ జెండా ఆవిష్కరించిన డెప్యూటీ మేయర్ దుర్గ తదితరులు



వైద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ కంచర్ల సుధాకర్

గుణదల(విజయవాడ తూర్పు): తూర్పు నియోజకవర్గ వ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా త్రివర్ణ జెండాలు రెపరెపలాడింది. రాజకీయ పక్షాలు, వ్యాపార సంఘాలు,కార్మిక సంఘాలు, మిత్ర బృందాలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలను ఘనంగా నిర్వహించి స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి, మిఠాయిలను పంపిణీ చేశారు. సమరయోధుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. గుణదలలోని ఆయన కార్యాలయంలో మంగళవారం పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. కార్పొరేటర్లు కలపాల అంబేడ్కర్, భీమిశెట్టి ప్రవల్లిక, అంబడిపూడి నిర్మలాకుమారి పాల్గొన్నారు.

గుణదలలో వేడుకలు

గుణదల(విజయవాడతూర్పు): గుణదల ప్రభుత్వాస్పత్రి సెంటర్ వద్ద కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక జాతీయ జెండా ఆవిష్కరించారు. నాయకులు చైతన్య, రాంబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. 4వ డివిజన్ పరిధిలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. 5వ డివిజన్‌లోని పాఠశాలలో జరిగిన వేడుకల్లో క్రీస్తురాజపురం ఆర్సీఎం చర్చి ఫాదర్ దామాల విజయకుమార్ పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు అలరించారు.

పడవుల రేవు వద్ద..

ఆటోనగర్(విజయవాడతూర్పు): రామలింగేశ్వర నగర్ పడవల రేవు వద్ద ఆటో కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ పాల్గొని జెండా ఆవిష్కరించారు. మాజీ డెప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, ఆటో యూనియన్ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్య విశ్వ విద్యాలయంలో..

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్, గుణదలలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని శ్రీనివాసరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించి సందేశమిచ్చారు. వీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీం ఆయన కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, చిన్నారులకు క్రీడా పరికరాలు అందజేశారు. ఎండీఎస్ అధ్యక్షుడు ఎస్కే వలీ, ముఖ్తార్ అలీ, సుభానీ పాల్గొన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వ విద్యాలయంలో వైస్ చాన్సలర్ డాక్టర్ కె బాబ్జి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పీబీ సిద్ధార్థ కళాశాలలో

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): పీబీ సిద్ధార్థ కళాశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో ఏపీ రాష్ట్ర మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రిటైర్డ్ మేజర్ జనరల్ బొల్లిన వెంకట్రావు పాల్గొని ఎన్సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రిన్సిపాళ్లు ఎం.రమేష్, వెంకటేశ్వర్లు, డీన్ రాజేష్ సి.జంపాల, ఎన్సీసీ అధికారులు కెప్టెన్ కె.విజయ్, లెఫ్టినెంట్ ఏ.వెంకటేష్, లెఫ్టినెంట్ రోహిణి కుసుమ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా(ఐసీఎస్ఐ) అమరావతి చాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అమరావతి చాప్టర్ చైర్మన్ శివరామకృష్ణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉపాధ్యక్షుడు నాగరాజు కుమార్, కార్యదర్శి కె.విజయ్‌కుమార్, కోశాధికారి సిద్ధార్థ, సిబ్బంది పాల్గొన్నారు. రక్తదానం శిబిరంలో 30 మంది యువత రక్తదానం చేశారు. రక్తదాతలను సర్టిఫికెట్లను అందచేసి అభినందించారు.

కార్మికవాడలో వేడుకలు

ఆటోనగర్(విజయవాడతూర్పు): కార్మికవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆటో ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు డాక్టర్ అబ్దుల్ కలాం జెండాను ఆవిష్కరించారు. ఐలా మాజీ చైర్మన్ ఎస్.సుంకర దుర్గాప్రసాద్, అన్నె శివనాగేశ్వరరావు, కత్తిక శివనాగేశ్వరరావు, బాజీషరీఫ్, సురేష్, కార్మికులు పాల్గొన్నారు. విజయవాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది తుర్లపాటి బైరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులర్పించారు. సాయి, టి.వినోద్‌బాబు, వెంకటరావు పాల్గొన్నారు. ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(ఏపీరేరా) కార్యాలయంలో రేరా సభ్యుడు ఈదా రాజశేఖరరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

బీఎస్ఆర్‌కే పాఠశాల ఆవరణలో..

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): స్థానిక జమ్మిచెట్టు సెంటర్‌లోని బోయపాటి శివరామకృష్ణయ్య మున్సిపల్ (బీఎస్ఆర్‌కే) పాఠశాల ఆవరణలో ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమ్మ ఉపాధ్యక్షుడు జి.సతీష్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, హెచ్ఎంలు ఎస్వీఎస్ గణేష్, ఆర్.మణిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ఆవరణలో రిటైర్డ్ కల్నల్ పాలేటి రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. హెచ్ఎంలు ఎం.సీతారామయ్య, జయలక్ష్మి, పాఠశాల కన్వీనర్ సూరెడ్డి విష్ణు, సిద్ధార్థ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ వెల్లంకి నాగభూషణం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక బందులదొడ్డి సెంటర్‌లో సీపీఐ 6, 7 డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నలంద విద్యానికేతన్‌లో..

లబ్బీపేట(విజయవాడతూర్పు): నలంద విద్యానికేతన్‌లో డెప్యూటీ కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ మాదల పద్మజ తదితరులు పాల్గొన్నారు. సెయింట్‌జాన్స్ స్కూల్‌లో రిటైర్డ్ సుబేదార్ జి.శివనాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ చిల్లకూరి భారతి, వైస్ ప్రిన్సిపాల్ వై.నీరజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణలంకలో..

కృష్ణలంక(విజయవాడతూర్పు): 22వ డివిజన్‌లో రైతుబజార్‌లో, ఎస్.వి.రెడ్డి నగర పాలక సంస్థ పాఠశాలలో, ఉర్దూ పాఠశాలలో, స్వర్గపురి రోడ్డులో నిర్వహించిన వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. రైతుబజార్ ఈవో విక్టర్, హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు. 21వ డివిజన్‌లోని వీ.ఎం.రంగా నగర పాలక సంస్థ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్పొరేటర్ పుప్పాల కుమారి పాల్గొని జెండా ఎగురవేశారు. 17వ డివిజన్‌లోని సచివాలయాల్లో కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. 17వ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ పాఠశాల ఆవరణంలో అమరావతి వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ నిమ్మల జ్యోతిక ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అమరావతి వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ నిమ్మల జ్యోతిక, సెక్రటరీ యాదల రూపేంద్రబాబు, కోశాధికారి చెన్నయ్య, సభ్యులు పాల్గొన్నారు.

పటమటలో..

పటమట(విజయవాడతూర్పు): ఎస్ఎస్ఎం స్కూల్‌లో గిరిధర్ ఈఎన్‌టీ ఆస్పత్రి కన్సల్టెంట్ వైద్యులు పి.శ్వేత, మెహర్ ప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ రాయపరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బాలారెడ్డి, కరస్పాండెంట్ మౌంట్‌ఫోర్డ్ తదితరులు పాల్గొన్నారు. పటమట 11వ డివిజన్‌లోని ఆర్ఆర్ గార్డెన్స్, వివేకానంద కాలనీ, తంగెళ్లమూడి వారి వీధిలో ఉన్న యలమంచిలి కుటుంబరావు పార్కులో వాకర్స్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కాలనీ అధ్యక్షుడు తంగెళ్లమూడి వీరరాఘవరావు జెండాను ఆవిష్కరించారు. యువజన చైతన్య వేదిక రాష్ట్ర బెజవాడ నజీర్ నవాబ్ జానీ, హరిబాబు, అబ్దుల్ వాజీద్, బాపిరాజు, మొహమ్మద్ రఫీ పాల్గొన్నారు. స్టెల్లా కళాశాలలో పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ ఎస్వీఆర్ మూర్తి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జసింత క్వాడ్రస్, అధ్యాపకులు

వీఎంసీ ప్రధాన కార్యాలయంలో..

పటమట(విజయవాడతూర్పు): స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయవాడ నగరపాలక సంస్థ ఘనంగా నిర్వహించింది. నెహ్రూ భవన్‌లోని వీఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. మేయర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యంలో అమరులైన వారి జీవితాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నగర పౌరులు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో పాల్గొనాలని కోరారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ముందుగా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎన్సీసీ విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయా విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన పలువురు అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు సర్టిఫికెట్లను అందించారు. డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండి పుణ్యశీల, ఫ్లోర్ లీడర్లు వెంకట సత్యనారాయణ, బోయి సత్యబాబు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీమ్, ఆయ విభాగం అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



విజేతతో డెప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పద్మజ



జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ప్రవల్లిక



స్టెల్లాలో స్వాతంత్ర్య వేడుకలు



వేడుకల్లో రిటైర్డ్ సుబేదార్ శివనాగేశ్వరరావు



ఐసీఎస్ఐ అమరావతి చాప్టర్ ఆధ్వర్యంలో..



జెండా ఆవిష్కరిస్తున్న బైరాజ్ తదితరులు



హెల్త్ యూనివర్సిటీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న వీసీ డాక్టర్ బాబ్జి



జెండా ఎగురవేస్తున్న రేరా సభ్యులు రాజశేఖరరెడ్డి తదితరులు



పీబీ సిద్ధార్థ కళాశాలలో జెండా ఆవిష్కరించిన వెంకట్రావు తదితరులు



రైతుబజార్‌లో జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ కొండారెడ్డి

బెవర స్వాతికి అభినందనలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): శ్రీకాకుళం జిల్లా పొందూరులోని గ్రామ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తూ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్న బెవర స్వాతిని మంగళవారం నాగవంశీయులు ఘనంగా సత్కరించారు. ఆమె విజయవాడలోని సచివాలయాల ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్‌పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ ఆధ్వర్యంలో సంఘ నేతలు ఘనంగా సత్కరించారు. బొడ్డు అప్పలనాయుడు, తాలాడ సూర్యనారాయణ, వెంకటరమణ, రాము, గణేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా చిత్రలేఖనం పోటీలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా అన్న సంతర్పణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కస్తూరిబాయిపేటలోని నవోదయ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఆడిటర్ పెనుగొండ సుబ్బారాయుడు, స్కూల్ అధినేత శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు గుండు దిలీప్, కోశాధికారి గోపాలుని రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి కాజా మురళీధర్, మాటూరు జయరామ్, రామమూర్తి, కన్నన్, కాశి, అమరేంద్రబాబు, రమామణి, శేషసాయి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.